

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
8 పేజీలు | ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com



పత్తి తూకంలో కోత.. రైతుల ఆందోళన

- దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ మిల్లులో పత్తి తూకంలో తేడా
- రోడ్డుపై బైఠాయించి రైతుల నిరసన

2లో...



నాడు అధోగతి.. నేడు ప్రగతి..!

- బాల్క సుమన్ హయాంలో మారిన కోటపల్లి మండల రూపురేఖలు
- తుంతుంగా వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో తీరిన కష్టాలు

7లో...

ప్రలోభాలు షురూ..!

- కుల, యువజన సంఘాలపైనే ఎక్కువ దృష్టి
- సంఘ భవనాలకు హామీ..క్రీడా పరికరాలు పంపిణీ
- పల్లెలు, పట్టణాల్లో జోరుగా సాగుతున్న విందులు
- ఎన్నికల్లో గట్టెక్కేందుకు రాజకీయ పార్టీల ప్రయత్నం

అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపించడం.. ఇప్పటికే నామినేషన్ల ఘట్టం కూడా పూర్తికావడంతో ప్రధాన పార్టీలు ప్రలోభాలకు తెరలేపాయి. ఎన్నికల్లో గట్టెక్కడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఆయా వర్గాలను మచ్చిక చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. వివిధ రకాల తాళాలాలు, హామీలు ప్రకటిస్తూ వారిని తమవైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం కీలకంగా మారిన కుల, యువజన సంఘాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. వీరితో మాట్లాడి తమవైపు నిలబడేలా చేస్తే వారి ఓట్లన్ని గంపగుత్తగా పడుతాయని భావిస్తున్నాయి. ఆయా సంఘాలను మచ్చిక చేసుకునేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తూ మద్దతు కూడగడుతున్నాయి. ఇలా ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు సిద్ధమైన వారు ఈ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా పార్టీలు ఈ బాధ్యతను ద్వితీయ శ్రేణి నాయకులకు అప్పగించినట్లు తెలుస్తోంది.


నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల అంటే అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. మెజార్టీ శాసనసభ్యులు గెలిస్తే ప్రభుత్వాలు ఏర్పాటుచేసే అవకాశం ఉండటంతో అన్ని పార్టీలు ఎన్నికలపై సీరియస్‌గా దృష్టి కేంద్రీకరించాయి. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం ముగిసిపోవడంతో మరో నాలుగు రోజుల్లో ఎందరు అభ్యర్థులు బరిలో ఉంటారో తేలిపోనుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా వీటిలో పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు వందమందికి పైగా స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేశారు. ఒక్కో నియోజకర్గం నుంచి పది నుంచి 30మంది వరకు దాఖలు చేశారు. పరిశీలనకు 13వరకు సమయం ఉండగా ఉపసంహరణకు 15వరకు గడువు ఉంది. దీని తర్వాత ఎంత మంది అభ్యర్థులు బరిలో ఉంటారో తెలిసిపోనుంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో వివిధ రకాల ప్రలోభాలు ప్రారంభమయ్యాయని తెలుస్తోంది. కుల సంఘాల ముఖ్యులు, యువజన సంఘాల ప్రతినిధులతో మాట్లాడి తమ పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. కొందరు అభ్యర్థులతో పాటు ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఫోన్ల ద్వారా లేదంటే రహస్యంగా ఒక ప్రాంతానికి పిలిపించుకొని వారితో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

గ్రామాల్లో సందడే..సందడి..!

ఎన్నికల సీజన్ కావడంతో గ్రామాలు, పట్టణాల్లో సందడి

మిగతా..2లో...



సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తాం

- రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దే
- రాష్ట్రంలో గడ్డం కుటుంబాలు కాంగ్రెస్‌కు పట్టేదారులు
- బెల్లంపల్లిలో వినోద్, చెన్నూర్‌లో వివేక్‌ను గెలిపించాలి
- విజయభేరి సభలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు



వివరాలు..2లో...



కూలీలే కార్యకర్తలు..!

తాపీ మేస్త్రీ రాములు తనకి ఇద్దరు కూలీలు కావాలని లేబర్ అడ్డాకెళ్లాడు. అడ్డ మీద కూలీలు లేరు. ఆ ప్రాంతం నిర్మానుష్యంగా కనిపిస్తోంది. వెలవెలబోతున్న లేబర్ అడ్డాను చూసి వెనుదిరిగాడు. ఒకప్పుడు పని కావాలని బతిమాలే వాళ్లు ఏమైపోయారు..అంటూ వెళ్తుండగా కూలీలంతా ఓ పార్టీ ప్రచారంలో కనిపించారు. ఒకరిని పిలిచి పనికి వస్తావా అన్నా...అని అడుగగా ఎన్నికలయ్యే వరకు చాలా బిజీ అన్నాడు. ప్రస్తుతం రాష్ట్రం అంతా ఇదే పరిస్థితి.

నవతెలంగాణ-జన్నారం

- ఎన్నికల వేళ దండిగా ఉపాధి
- బహిరంగ సభలు, పార్టీ ప్రచారాలకు కూలీలకు పెరిగిన డిమాండ్
- నిర్మానుష్యంగా లేబర్ అడ్డాలు
- జనంతో కళకళలాడుతున్న సభలు
- నీళ్లలా ఖర్చు చేస్తున్న నాయకులు

వివరాలు..2లో...



కూలీలే కార్యకర్తలు..!

నవతెలంగాణ-జన్నారం

కూలి దొరకక అడ్డా మీద కూలీలు ఖాళీగా కూర్చునేవారు. ఎండనక, వాననకా లేబర్ అడ్డాల వద్ద పని కోసం ఎదురుచూస్తుండేవారు. గంటల కొద్దీ కూర్చుని నిరాశతో ఇంటికి వెనుదిరిగేవారు. ఇప్పుడు ఎన్నికల పుణ్యమా అని కూలీలు ఫుల్ బిజీ అయ్యారు. మూడు పూటలా తిండి, సాయంత్రం మందు చుక్క కూడా దొరుకుతోంది. నాయకులు దాచుకున్న నోట్ల కట్టలను నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. దీంతో కూలీలకు మాత్రమే కాదు అన్ని వర్గాల వారికి ఉపాధి దొరుకుతోంది. ఎన్నికలు పెద్ద ఉపాధి కల్పన ప్రోగ్రామ్‌గా మారింది. పార్టీల మీద అభిమానం ఉన్నవారు చాలా తక్కువ. డబ్బులు ఇవ్వందే జనాలు సభలకు రావడం లేదు. ప్రచారం చేయడం లేదు.. పోస్టర్లు అతికించడానికి, కరపత్రాలు పంచడానికి, ర్యాలీలు తీయడానికి, ఇంటింటికి ప్రచారం చేయడం కోసం, ఆటోలు, జీపులలో జైకొట్టడానికి కూలీలు బిజీ అయ్యారు. నాయకులు వివిధ మార్గాల్లో సంపాదించిన వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధమయ్యారు. వివిధ కార్యక్రమాల ద్వారా అన్ని రంగాల వారికి ఉపాధి దొరుకుతోంది.

మధ్యవర్తులకు మంచి డిమాండ్

ఎన్నికల ప్రచారంలో జై కొడుతూ తిరిగే వారి నుంచి మొదలుకుని సోషల్ మీడియాలో నైపుణ్యం కలిగిన వారి వరకు అర్హతను బట్టి రేటు ఫిక్స్ చేసుకుని పనిలోకి తీసుకుంటున్నారు. కొందరు మధ్యవర్తిత్వం వహించి సమావేశం ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లు చూసుకుంటున్నారు. బ్యానర్‌లు, సభావేదికలు, హారతులు పట్టడం, పూలు చల్లడం, ర్యాలీలు, సభల్లో ప్రజలను ఆకట్టుకునే విధంగా కళారూపాలు ప్రదర్శించడం లాంటి పనులు చేయడానికి కాంట్రాక్టు తీసుకుంటున్నారు. కొందరు ఏజెన్సీలు ఏర్పాటు చేసుకొని ప్రజా నాడి తెలుసుకోవడానికి సర్వేల పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారు. ఎన్నికల్లో ఖర్చు చేయడానికి అభ్యర్థులు పోటీ పడుతున్నారు. గాలి ఉండగానే తూర్పారా పట్టుకోవాలని పరితపిస్తున్నారు. రాజకీయాల్లో నాయకులు పార్టీలు మారడం కామన్ అయినప్పటికీ చిన్నచిన్న నాయకులు సైతం ప్రలోభాలకు గురువుతున్నారు. అభ్యర్థుల వద్ద అనుచరులుగా పని చేస్తున్నవారు ఇదే అదునుగా డబ్బు కూడబెట్టుకోవడానికి ప్లాన్లు వేస్తున్నారు. వివిధ కుల సంఘాల నాయకులు కులాల ఓట్ల సంఖ్యను తమ బలంగా చూపుతూ లక్షలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రలోభాలు షురూ..!

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణం నెలకొంది. రోజూ ఉదయమే ఒకరి వెంట ఒకరు ప్రచారానికి వెళ్తున్నారు. ఒక పార్టీ నాయకుడు ఒక ఊరికి వెళ్తే.. మరో పార్టీ వారు మరో ఊరికి వెళ్తున్నారు. అన్ని పార్టీలు సైతం పట్టణాలతో పాటు పల్లె ఓట్లపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నాయి. ముఖ్యంగా ఆయా పార్టీల తరపున ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు ఆయా గ్రామాల్లో కీలకంగా ఉండే నాయకులు కార్లు, ఇతర వాహనాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. నలుగురు వ్యక్తులకు ఒక కారు చొప్పున అందించి వాటికి కిరాయితో పాటు ఇంధనం, భోజనం వంటి సదుపాయం కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో కీలకంగా ఉండే వారిని మచ్చిక చేసుకుంటూ వారికి వివిధ రకాల తాయిళాలు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది. యువజన సంఘాలకు క్రీడా పరికరాలు పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆయా కుల సంఘాలకు భవనాలు నిర్మించి ఇస్తామని భరోసా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం వివిధ పార్టీలు ఆయా కుల, యువజన సంఘాల నాయకులను పార్టీల్లో చేర్చుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. వారు పార్టీలో చేరితే ఆయా సామాజిక వర్గాల ఓట్లపై ప్రభావం ఉంటుందనే ఉద్దేశంతో ప్రాధాన్యమిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఎన్నికలు దగ్గర పడిన కొద్దీ ఉమ్మడి జిల్లాలో ప్రలోభాల పర్వం ఊపంకుంటుందోనే ప్రచారం జరుగుతోంది.



మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శప్రాయుడు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భారత స్వతంత్ర సమరయోధుడు , దేశ తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎం హెల్ప్‌లైన్ ఫౌండేషన్ చైర్మన్ ఎండీ అహ్మద్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేష్, ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ సభ్యులు అబ్దుల్ ముబీన్, అహ్మద్ షా, గౌస్‌ఖాన్, షఫీ, మొహమ్మద్, షేక్ సలీం, ఎండి ఇసాక్, కరమ్ అలీ, సమీర్ ఖాన్ పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తాం

నవతెలంగాణ - కాసిపేట



మాట్లాడుతున్న గడ్డం వినోద్, వేదికపై రేవంత్‌రెడ్డి, వివేక్

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాది సింగరేణి కార్మికుల కష్టాలు తీరుస్తామని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని చెప్పారు. దేశంలో గాంధీ కుటుంబం..తెలంగాణలో గడ్డం కుటుంబాలు కాంగ్రెస్‌కు పట్టేదారులని తెలిపారు. శనివారం బెల్లంపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, సీఎం వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బెల్లంపల్లిలో గడ్డం వినోద్, చెన్నూర్‌లో గడ్డం వివేక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దుర్మార్గాలు అందరికీ తెలుసని.. చెన్నూర్‌లో బాల్క సుమన్ రౌడీయిజం చూపిస్తున్నారని, ఇలాంటి వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు ఉంటాయని కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 2004లోనే 9గంటల ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెసేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు చొప్పున అందిస్తామని, ఉపాధిహామీ కూలీలకు రూ.12వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గతంలో రుణమాఫీని మొదటి సంతకంతోనే రద్దు చేసిన ఘతన కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే యువతులను వేధింపులను గురి చేసిన ఆరోపణలు ఎదుర్కొన్నారని, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ సింగరేణి ఉద్యోగాలు అమ్ముకుంటూ, అనేక భూములు కబ్జాలు చేసి రూ.వేలకోట్లు సంపాదించారని ఆరోపించారు. అనంతరం డా.వివేక్ మాట్లాడుతూ తెలంగాణను నాశనం చేసిన బీఆర్ఎస్‌ను, సీఎం కేసీఆర్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు, బెల్లంపల్లి నివాసులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సభలకు మండుటెండలోనూ భారీ సంఖ్యలో జనాలు రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు గోమాస శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు సపాట్ శంకర్, సీపీఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రేగుంట చంద్రశేఖర్, ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, డ్యాగం మల్లేష్, నాయకులు, భారీగా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ఇప్పిచ్చిన ఘనత మా నాన్నదే : గడ్డం వినోద్

తెలంగాణ రావడానికి మా నాయన గడ్డం వెంకటస్వామి ఘనతేనని, సోనియాగాంధీ అపాయింట్‌మెంట్ కూడా కేసీఆర్‌కు దొరకలేదని, అప్పుడు మా నాయన కేసీఆర్‌కు ఆపాయింట్‌మెంట్ ఇప్పించారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ దోచుకోవడం తప్ప చేసిందేమీలేదని వ్యాఖ్యానించారు. నాపై కొన్ని ఆరోపణలు చేస్తున్నారని, అందుకే భార్య, పిల్లలతో వచ్చానని, బెల్లంపల్లిలోనే కుటుంబంతో సహా ఇక్కడే ఉండి మీకు సేవ చేస్తానని పేర్కొన్నారు. మా నాయన ఇచ్చిన ఆశీర్వాదంతో బెల్లంపల్లి ప్రజలకు సేవ చేస్తానన్నారు. బీఆర్ఎస్‌లో అవినీతి తప్ప ఏమీ లేదని, కాంగ్రెస్‌ను గెలిపించాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పేర్కొన్నారు.

అట్టహాసంగా ముగిసిన అండర్-14 బాలికల ఖోఖో పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాల మైదానంలో అండర్-14 బాలికల ఖోఖో పోటీలు అట్టహాసంగా ముగిశాయి. పోటీలలో నాలుగు జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొనగా, మొదటి స్థానం ఆసిఫాబాద్ సొంతం చేసుకుంది. ద్వితీయ స్థానంలో నిర్మల్, తృతీయ స్థానంలో మంచిర్యాల జట్లు నిలిచాయి. అంతకుముందు పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి అశోక్ హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా పోటీలు జిల్లా కేంద్రంలో జరగడం క్రీడాకారులకు ఎంతగానో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా క్రీడా సమాఖ్యను అభినందించారు. ముగింపు వేడుకల్లో ఏసీఎంఓ ఉద్ధవ్ పాల్గొని క్రీడాకారులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ సాంబశివరావు, మంచిర్యాల జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ పరిమళ, టిడబ్ల్యూ స్పోర్ట్స్ ఆఫీసర్ బండ మీనారెడ్డి, క్రీడా



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ సట్ల శంకర్, సభ్యుడు గుండం లక్ష్మణ్, ఖోఖో శిక్షకులు తిరుమల్, శివ, మల్లేష్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారదర్శకత ఎన్నికలకు పోలీసులు కృషి చేయాలి

- ఎన్నికల పోలీస్ పరిశీలకుడు డాక్టర్ డీకే చౌదరి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో పారదర్శకత ఎన్నికలకు పోలీసులు కృషి చేయాలని అనుమానాస్పదంగా అనిపించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల పోలీసు పరిశీలకుడు డాక్టర్ డీకే చౌదరి అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా కేంద్రానికి వచ్చి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేష్‌కుమార్ ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పారదర్శక ఎన్నికల కోసం పోలీసులు కృషి చేయాలని, ప్రజలు ఎక్కడైన ఇబ్బందులు పడితే తన నెంబర్ 8712670561కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అనుమానాస్పద అంశం దృష్టికి వచ్చినా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రభావిత అంశాలపైనే దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ రాణాప్రతాప్, అడ్మిన్ ఆర్ఐ పెద్దన్న పాల్గొన్నారు.

పత్తి తూకంలో కోత.. రైతుల ఆందోళన

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో పత్తి జిన్నింగ్ మిల్లులో తూకంలో కోత రావడంతో రైతులు శనివారం రోడ్డెక్కారు. పత్తి అమ్మేందుకు మిల్లుకు వచ్చిన రైతులు అనుమానంతో ధర్మ కాంటాకు తీసుకెళ్లి తూకం వేయగా 20 నుంచి 30 కిలోల తేడా రావడంతో ఆందోళనకు దిగారు. రైతులు మూకుమ్మడిగా రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేశారు. హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్న ఎస్ఐ యాసిర్ అరాఫత్ ఆందోళనకారులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. రైతులు ససేమిరా ఒప్పుకోకపోవడంతో సర్పంచ్ ఇట్టెడి గంగారెడ్డి ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరపడంతో క్వింటాల్‌కు ఐదు కిలోల డబ్బులు చెల్లిస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిర్మల్
ఆదివారం నవంబర్ 12, 2023

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-కడెం

ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కడెం పంచాయతీ కార్యదర్శి మునీరుల్లా హస్సన్ సూచించారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులకు యువకులకు స్వీప్, సీవిజిల్ ఓటు హక్కు ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండాపురం అనూష లక్ష్మణ్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-కడెం

మండలంలోని చిన్న బెల్లాల్, పాండ్వాపూర్, దిల్దార్‌నగర్, ధర్మాజీపేట్, గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ చేతు గుర్తుకు ఓటు వేసి వెడ్మ బొజ్జు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గొల్ల వెంకటేష్, భూషణ్, రమేష్, వెంకటేష్, శేఖర్, శీను, మల్లవ్వ, బాపన్న, రమేష్, శంకర్, శ్రీను, ప్రతాప్, మల్లయ్య కమలాకర్, భూమేష్, కనకయ్య, శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ

నవతెలంగాణ-దిలావర్‌పూర్



ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని బన్సపెల్లి, సాంగ్వి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ మాట్లాడుతూ ఈ గ్రామానికి తొమ్మిది ట్రిప్పులు బస్సులు నడుస్తున్నాయని, విద్యార్థులకు ఉచిత పాసులు, రాయితీ పాసులు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బస్సు ప్రయాణం చేస్తూ వారి తల్లిదండ్రులు మాత్రం ఆటోలో వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతంగా ఉంటుందని అన్నారు. ప్రయివేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, క్షేమంగా ఇంటికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వీబీఓలు కుంట మహేందర్‌రెడ్డి, లక్క నర్సయ్య, సాంగ్వి వీడీసీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లు



నవతెలంగాణ-బాసర

సరస్వతిదేవి అమ్మవారి సన్నిధిలో శనివారం రాష్ట్రస్థాయి ఎన్నికల అబ్జర్వర్లు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ల గౌతమ్ సింఘ్, సుబ్ర చక్రవర్తి, పాటిల్, చిన్మయి ప్రభాకర్, రీతూ, రాజ్, రవిలను ఆలయ అధికారులు అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ఆలయ అర్చకులు రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్లచే ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయం తరపున వీరికి శాలువాలతో సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర విశిష్టతను వారికి వివరించారు. వీరి వెంట తహసీల్దారు పవనచంద్ర, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

● మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



రోడ్‌షోలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, నాయకులు

నవతెలంగాణ-సారంగాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బీరవెల్లి ప్యారమూరు, వంజర్, తాండ్రా(జి) గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి తమ ఊరికి వచ్చిన మంత్రికి మహిళలు స్వాగతం పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, కేసీఆర్ భరోసా కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఫ్లకార్డులతో ప్రభుత్వ పథకాలను ప్రచారం చేశారు. వృద్ధులు, మహిళలను కలుస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పల్లె రూపురేఖలు మారాయన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. రైతుబీమా, రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పెన్షన్లు ఇలా ఎన్నో సంక్షేను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీకి మూడోసారి అధికారం ఇవ్వాలని అన్నారు. క్యాడర్ లేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎవరు నమ్మవద్దని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మంచోళ్లు ఎవరో తెలుసుకుని ఓటేయాలని అభ్యర్థించారు. అనునిత్యం అందుబాటులో ఉంటూ స్థానికంగా నీళ్లు, కరెంటు తెచ్చి, రోడ్డు, సీసీ రోడ్డు వేయించి, గుడుల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ ప్రజా సేవకే అంకితమయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ మురళీధర్‌రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ మాధవరావు, అడెల్లి పోచమ్మ ఆలయ కమిటీ చైర్మెన్ ఐయిటి చందు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజ్ మహమ్మద్, సర్పంచులు రవీంద్రనాథ్‌రెడ్డి, ఉమ మధుకర్, లక్ష్మణ్, ఎంపీటీసీ లయ కరుణ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మరోసారి ప్రజా సేవకు అవకాశం కల్పించాలి

● ముధోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి



రోడ్‌షోలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి

నవతెలంగాణ-ముధోల్

మరోసారి నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ ముధోల్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. విఠల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోను నిర్వహించారు. ముధోల్‌లోని ప్రధాన వీధుల గుండా ఈ రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు పర్యాయాలు గెలుపొందిన నేను అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. మరోసారి తనకు అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే తప్పకుండా ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. దేశంలోని ఏ సీఎం ప్రవేశపెట్టని, ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా కేసీఆర్ ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. మరోసారి నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమను ఆశీర్వదించి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మాజీ ఎంపీపీ ఏజాజోద్దీన్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలీద్, మండల రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి, పోతన్న యాదవ్, బోయిడి అనిల్, రవీందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కడెం

మండలంలోని అంబారిపేట్ గ్రామంలో సర్పంచ్ కొప్పుల లక్ష్మిలచ్చన్న ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి, ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు బి.రవి, మాజీ అధ్యక్షులు మిల్కూరి సత్తన్న, బి.సత్తన్న, శ్రీను, చంటి, చంద్రయ్య, రమేష్, గంగన్న, భూమన్న, రాజు, నగేష్, రాజమల్లు, శీను, భూమన్న గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని గోధుమల్లే గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 16న ఇచ్చోడలో నిర్వహించే కేసీఆర్ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటన్న, ఇక్బాల్, చందు, కృష్ణ పాల్గొన్నారు.

ఖానాపూర్ అభ్యర్థి తరపున...

ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ రాథోడ్ తరపున మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్కంపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, విజయ్, బిక్కు, పోశెట్టి, అర్జున్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు వేసి మోసపోవద్దు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు

నవతెలంగాణ-ఉట్నూర్

రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు వేసి మోసపోవద్దని నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. శనివారం మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో ఆయాన ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ ఆరు గ్యారంటీలను, మేనిపెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మటన్ కొడుతూ కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేండ్లుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ రెండు పార్టీలు కూడా ఒకటేనని ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజలు మళ్ళీ ఈ పార్టీలకు ఓట్లు వేసి మోసపోవద్దన్నారు. పేదల సంక్షేమాన్ని ఆకాంక్షించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ మల్లవ్వతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దండారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండీ షరీఫ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మోబిన్, మాజీ సర్పంచ్ భీమన్న, నాయకులు మతిన్, ప్రవీణ్, సనావుల్లా ఖాన్, అర్బాజ్ ఉన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వెడ్మబొజ్జు

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్ అన్నారు. జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచార ఉద్యమంలో భాగంగా "ప్రగతికి తొలి మెట్టు ప్రశ్న" అనే పేరుతో వేదిక రూపొందించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ప్రశ్నే ప్రగతికి మూలమని, మన వారసత్వంలోనే ప్రశ్నకు ప్రాధాన్యత ఉందని అధ్యక్షుడు సురేష్ కుమార్ అన్నారు. మన ఉపనిషత్తులలో ఒక ఉపనిషత్తు ప్రశ్నోపనిషత్తు ఉందన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అలాంటి ప్రశ్నల ద్వారానే సైన్స్ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రశ్నలపైన అక్కడక్కడ దాడి జరుగుతుందనిదీనిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ నెల 7 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రచారంలో బాల విజ్ఞాన మేళ, సైన్స్ జాతర, కళాజాతా, సైన్స్ ప్రదర్శనలు, పుస్తక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నారాయణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్, కోశాధికారి కత్తి శ్రీధర్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు వీరాన్న, గంగాధర్, గంగన్న, ఉమాకాంత్, నాగరాజు, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయ పార్టీలు ఎన్నికల మేనిపెస్టోలో చెప్పాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్శిటీ, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. గెలిచిన పార్టీలు వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటుందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యా అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదన్నారు. కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ విద్య అని మూడు రకాల విద్యా విధానం కొనసాగుతున్నదన్నారు. ఇందులో బాగా డబ్బు ఉన్నవారు కార్పొరేట్, మధ్యరగతి వారు ప్రైవేట్, పేదలు, బడుగు బలహీన వర్గాల వారి పిల్లలు ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. పేదల విద్యను కాపాడుకోవాలన్న, ఉన్నతమైన విద్య అందాలంటే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి సమానమైన విద్య విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేయడమే ఏకైక మార్గమన్నారు. అమలు చేయాలని లేని పక్షంలో పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సభ్యుడు వాగ్మరే మహేందర్, జిల్లా అధ్యక్షులు సిడాం సాయికుమార్, పీవైఎల్ ప్రధాన కార్యదర్శి ఆత్రం వినోద్, నాయకులు కోరెంగ అనిల్, కుమ్ర శ్రీకాంత్, సంతోష్, కోవ రాము పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యత : మున్సిపల్ ఛైర్మెన్

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

విద్య, వైద్యం వంటి ప్రధాన రంగాలకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శనివారం ఖానాపూర్, అంబేద్కర్ నగర్ కాలనీలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి మున్సిపల్ ఛైర్మెన్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరుతున్నారని జోగు ప్రేమేందర్ అన్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఖిల్లా, పంజేశా, పర్కోట కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి రామన్నను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రభుత్వ పథకాలతో పాటు మానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి యువత తమ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రజల ఇక్కట్లను దూరం చేసేలా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్యం వంటి రంగాలకు తగు ప్రాధాన్యతను ఇచ్చి నూతన సంస్కరణలను అమలు చేసినట్టు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న తమ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే జోగురామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జహీర్ రంజానీ, కో ఆప్షన్ సభ్యులు ఎజాజ్, మోబిన్, గంగారెడ్డి పాల్గొన్నారు.



కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మున్సిపల్ ఛైర్మెన్

ఆదిలాబాద్ రూరల్: పట్టణంలో అంబేద్కర్ నగర్, ఖానాపూర్ కాలనీల్లో శనివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బాయినవార్ గంగారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్, వైస్ ఛైర్మెన్ జహీర్ రంజాన్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండంలోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇది వరకు ఉన్న కమిటీ రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో శనివారం ఆలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకొని ప్రకటించారు. సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి రాముక రవీందర్ గురుస్వామి ఆర్థిక నివేదికను చదివి వినిపించారు. గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీ వివరాలను తెలియజేశారు. అధ్యక్షిడిగా కుంబోజి సూర్యకాంత్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శిగా దాముక రవీందర్ గురుస్వామి, కోశాధికారిగా నరేష్ ఎన్నికయ్యారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దారట్ల జీవన్, అనిల్ దేశ్పాండే, అన్నోజుల శ్రీనివాస్, ఈర్ల సత్యనారాయణ, దిలీప్, చందా గణేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తాంసి

పది రోజుల క్రితం హస్నాపూర్ గ్రామానికి చెందిన గడిపెల్లి గంగమ్మకు చెందిన ఇళ్లుషార్ట్ సర్క్యూట్‌తో సర్వం కోల్పోయిన బాదితురాలికి దాతలు అండగా నిలుస్తున్నారు. శనివారం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 20వేల ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ అలాలి నర్సింగ్‌తో కలిసి ఫౌండేషన్ సభ్యులు భూపతి రెడ్డి అందించి ఉదారత చాటుకున్నారు. ఆర్థిక సాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు గ్రామ సర్పంచ్‌తో పాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ విలాస్ రెడ్డి ఉన్నారు.



కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం కొనసాగుతంది. శనివారం మండల కేంద్రంతో పాటు బెతల్‌గూడ, సోనాపూర్, తాడిహత్నూర్ గ్రామాల్లో నాయకులు విస్తృతంగా పర్యటించారు. పార్టీ మేనిఫెస్టో, హామీలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవా లక్ష్మీని గెలిపించాలని కోరారు. గ్రామాల్లో నాయకులు సమావేశాలు నిర్వహిస్తూ తెలంగాణ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి మూడోసారి పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జి ఛైర్మెన్ సురేష్, నాయకులు సయ్యద్ ఖాసీం, మోరే నర్సింగ్, సర్పంచులు రాథోడ్ విష్ణు, సుజాత పరమేశ్వర్, ఉప సర్పంచ్ విష్ణు, జాదవ్ విద్యారాణి, కేంద్రే మహాదవ్ ఉన్నారు.

ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారు

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-జైనథ్

ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, కమీషన్‌లకే మొగ్గు చూపిన వ్యక్తి ఎమ్మెల్యే జోగు రామన్న అని ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మండల కేంద్రంలోని లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి, స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోని, మండల కేంద్రంలో వీధి వీధిన తిరుగుతూ ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించినటువంటి ఇందిరమ్మ ఇల్లు తప్పా ఇప్పటివరకు డబుల్ బెడ్‌రూమ్‌లు పంపిణీ చేయలేదని ఎద్దేవ చేశారు. నాడు గిరిజనులకు అటవీ హక్కు చట్టం తీసుకువచ్చి, వారు సాగు చేసుకుంటున్నటువంటి పోడు భూములకు అటవీ హక్కుపత్రాలు ఇచ్చారని అన్నారు. ఈ పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భూపెల్లి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆదిలాబాద్ డీసీసీబీ మాజీ చైర్మెన్ ముడుపు దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మునిగెల విఠల్, ఎంపీటీసీ కోడిచెర్ల సుదర్శన్, నాయకులు అల్లూరి అశోక్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి, అడ్డి రుకేశ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామరూపేష్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్, పుంద్ర రవికిరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు కోడిచెర్ల లస్మన్న, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దాస్‌పెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదరించండి..అభివృద్ధి చేస్తా : గజేందర్



ప్రచారంలో భాగంగా మేనిఫెస్టో చూపుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజేందర్

నవతెలంగాణ-తలమడుగు

ఆదరించండి అభివృద్ధి చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండలంలోని కజ్జర్ల, ఖోడద్, ఉండం గ్రామాల్లో జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, నర్సయ్యతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. బోథ్ ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించినట్లయితే శాయశక్తుల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. ఆరు కాంగ్రెస్ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తుందని తెలిపారు. తలమడుగు మండలం కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా దివంగత మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రారెడ్డి మార్చారన్నారు. బోథ్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని, చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మాయమాటలకు మోసపోకుండా తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ మాయమాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని అన్నారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ప్రఫుల్ రెడ్డి, మహమ్మద్ ఖాన్, ఎస్సీ సెల్ నాయకులు కొత్తూరు లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ఆ పార్టీ నాయకులు వెంకట్, కృష్ణారెడ్డి, ప్రతాప్, నవీన్‌రెడ్డి, హనుమాన్లు, ప్రమోద్, దేవిదాస్, విలాస్, బాబుఖాన్, రఫీ కాంగ్రెస్ నాయకులతోపాటు వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధిని చూసే చేరికలు

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వల్లే బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హజరయ్యారని అన్నారు. కార్ టాక్సీ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మేడిగూడ(ఆర్) గ్రామానికి చెందిన బీజేపీ వార్డు సభ్యులు గేడం విఠల్‌తో పాటు నాయకులు గంగారాం నేతృత్వంలో పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబి గూటికి చేరారు.

ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల పూర్తి మద్దతు లభిస్తోందని వేలాదిగా జరుగుతున్న చేరికలే అందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కనీస వసతులు కల్పించడంతో పాటు అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌పైనే ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని పునరుద్ఘాటించారు. ముఖ్యంగా యువత సైతం తమ పార్టీ వైపే చూస్తోందన్న ఆయన యువత భవితకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశ్రాఫ్, సాజిదోద్దీన్, దుర్వ నగేష్, పర్వీన్ ఫెరోజ్, పర్వీన్ సుల్తానా, శివకుమార్, మహేందర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి



నవతెలంగాణ-నార్నూర్

కాంగ్రెస్ పార్టీ ఆదరించాలని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు దేవ్‌రావ్ కొఖండే ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని భొప్పాపూర్, గుండాల తదితర గ్రామాల్లో పార్టీ నాయకులతో కార్యకర్తలతో ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన అరు గ్యారంటీల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ రాక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని తెలిపారు. ఒక సారి రాష్ట్రంలో నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చేతి గుర్తుకు ఓటేసి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీరా శ్యాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు షేక్ నసీర్, నాయకులు జాదవ్ కైలాస్, చునార్కర్ రమేష్, గోవింద్, ఆహ్మద్, మానిక్‌రావ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-దిలావర్‌పూర్

కాంగ్రెస్ పార్టీలోకి రోజురోజుకి వలసలు పెరుగుతున్నాయి. శనివారం దిలావర్‌పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుగుల రమణ ఆధ్వర్యంలో బొల్ల దయాకర్, ఎస్.ముత్యం, అమృత్, దేవిదాస్‌లకు కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను, అభయ హస్తం హామీలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ గెలవడం ఖాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడె శ్రీనివాస్, షఫీ, వసీం, కట్కం రాజారెడ్డి, కోడె మనేష్, ముస్కు నర్సారెడ్డి, సుభాష్‌రెడ్డి, ఈరప్ప, ఖలీల్ పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీ క్యాథలిక్ చర్చ్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కడెం

మండలంలోని పెద్దబెల్లాల్ గ్రామంలో సెయింట్ ఆంథోనీ క్యాథలిక్ చర్చ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ క్యాథలిక్ చర్చ్ పీఠాధిపతులు బిషప్ ప్రిన్స్ అంథోని దేవాలయమును ఆశీర్వదించి, తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అశేష గురువులు, సిస్టర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి అందజేత



నవతెలంగాణ-నార్నూర్

అల్‌ట్రస్ట్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జామడ గిరిజన బాలికల మోడల్ సైన్స్ స్కూల్‌లో క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, పీడీ విశ్వనాథ్, ఉపాద్యాయ సిబ్బందితో కలిసి బాలికలకు క్యారమ్, చెస్, క్రికెట్ కిట్, వాలీబాల్ తదితర క్రీడా సామాగ్రిని అందజేసి, రూ.15 వేల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ప్రేమ్ కుమార్, శివాజీ, కైలాస్, గంగాధర్, మల్కు, ముక్తా, కల్పన ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం నవంబర్, 12 2023

నెబ్‌లైజర్ విరాళంగా అందజేశారు

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని పెసరుగుంట గ్రామానికి చెందిన కుమ్మరి సతీష్ తన కుమారుడు అకిరానందన్ పుట్టినరోజు సందర్భంగా తన తండ్రి కీర్తిశేషులు కుమ్మరి శంకరయ్య జ్ఞాపకార్థం శనివారం మండలంలోని పెసరుగుంట గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌కు నెబ్‌లైజర్(శ్వాస పరికరం) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన పిల్లల కోసం ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతోనే అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సదయ్య, నక్క సునీల్, శంకర్, శ్రీనివాస్, సంతోష్, రాజ్‌కుమార్ తెలిపారు.

ధ్వంసమైన మిషన్ భగీరథ పైప్‌లైన్



● **జలమయమైన ప్రధాన రోడ్డు**

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలో ఇటీవల ప్రారంభించిన రోడ్డు మరమ్మత్తుల పనులలో భాగంగా రోడ్డును చదును చేస్తున్న క్రమంలో స్థానిక బీజోన్ సెంటర్‌లో ఒక్కసారిగా పైపు కనెక్షన్ ఊడిపోయి గంటసేపు నీరు వృధాగా పోయి వరదను తలపించింది. దీంతో వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో మిషన్ భగీరథ పైపులు లైన్లు ఏర్పాటు మొదలుపెట్టినప్పటి నుంచి పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారై ఇప్పుడు వాటి లోపాలు బయటపడుతున్నాయని స్థానిక ప్రజా లోకం ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని లోపాలను సవరించాలని ఈ సందర్భంగా స్థానికులు కోరారు. అలాగే ఈ విషయంపై టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఇందారపు రాములు, బాల్క సుమన్‌పై ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఆగ మెగాలల్లో రోడ్ల విస్తీర్ణ అభివృద్ధి పనులు మొదలు పెట్టి, ఎప్పుడు బిల్లులు వచ్చాయో తెలువదని ఎద్దేవా చేశారు. ఇన్ని సంవత్సరాలు చేయని అభివృద్ధిని ఎన్నికల ముందు చేపట్టి ఇండ్లకు వచ్చే నీరును వాగు వరదలను తలిపిస్తూ నీరు వధాగా పోయాయని మండిపడ్డారు.

మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కౌటాల

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వీర్ధండి, గుండాయిపేట్, తుమ్మిడిహేటి గ్రామాల్లో శనివారం వీర్ధండి సర్పంచ్ మడావి రేణుక ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆదే వసంత్‌రావు, జడ్పీటీసీ డోంగ్రే అనూష మధూకర్, మండల కార్యదర్శి దంద్రె బాలాజీ, సెండె నాందేవ్, రాచకొండ అశోక్ ఇంటింటికి వెళ్లి మెనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ పథకాల గురించి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆదే వసంత్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఏం చేసిందో మీ కల్లముందే ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు అవకాశం ఇవ్వొద్దని, మరోసారి బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలన్నారు. సామాజిక సేవతో పాటు అందరికి అందుబాటులో ఉండే మంచి మనసున్న వ్యక్తి కోనేరు కోనప్ప అన్నారు. రాష్ట్రంలో నీళ్ల బాద పోయిందని, విద్యుత్ సమస్య లేకుండా చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 24 గంటల కరెంట్ కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తే అభ్యర్థుల గుణగనాలు మాత్రమే చూడకుండా అభ్యర్థి వెనక ఉన్న పార్టీ విధానమేంటి, ప్రజల పట్ల వారి దృక్పథం ఏంటనేది చూడాలన్నారు. ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఓటు అనేది ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. మన గురించి మంచిని మాత్రమే ఆలోచించే ప్రియతమ నాయకుడు కోనేరు కోనప్ప కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వీర్ధండి సర్పంచ్ మడావి రేణుక, బీఆర్ఎస్ నాయకులు పర్చకే రామచందర్, ఆత్రం నాందేవ్, సంతోష్, మారుతి, విజయ్, అనిల్, గుండాయిపేట్ ఉప సర్పంచ్ చాప్లే లాహంచు, బహరావు కాళీదాస్, భాస్కర్, తుమ్మిడి నానాజీ, వసంత్‌రావు పాల్గొన్నారు.



మార్కెట్‌లో కోవ లక్ష్మి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మీ పనులు నేను చేస్తాను నాకు ఓటు వేయండి అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి ఆసిఫాబాద్ మార్కెట్‌లో శనివారం వినూత్న ప్రచారం చేశారు. మార్కెట్లోని వ్యాపార దుఖాణాలతో పాటు, టైలరింగ్ చేస్తూ, బట్టలు ఇస్త్రీ చేస్తు, మొక్కజొన్న కంకులు కాలుస్తూ, అరటిపండ్లు అమ్ముతూ వినూత్న ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ప్రజల పనులు తనవిగా చేసుకుని ముందుకు సాగుతానని ఓటు తనకే వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న విధి, విధానాలను సంక్షేమ పథకాల అభివృద్ధి ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు వివరించి, మీ ఆశీర్వాదంతో నవంబర్ 30న పోలింగ్ రోజు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మార్కెట్ లో భారీ ర్యాలీ తీయడంతో పాటు ప్రచారం చేయడంతో ఒక్కసారి జిల్లా కేంద్రంలో ఎన్నికల వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్, నాయకులు శ్రీనివాస్, శ్రావణ్, పాల్గొన్నారు.



ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు

ఆదిలాబాద్ : మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ (ఎస్సీ), బెల్లంపల్లి (ఎస్సీ), మంచిర్యాల నియోజకవర్గాలలో జరుగనున్న శాసనసభ నియోజకవర్గ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో భాగంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కొరకు ఎన్నికల సాధారణ, ఖర్చుల పరిశీలకులు జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా బిశ్వజిత్ దత్తా ఐఏఎస్.(7780382020), చెన్నూర్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా సజ్జన్ ఆర్ఐఎఎస్ (8247623113), చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గ ఖర్చుల పరిశీలకులుగా అశోకుమార్ సత్తార్ ఐఆర్ఎస్(8317650920), మంచిర్యాల నియోజకవర్గ ఖర్చుల పరిశీలకులుగా సీఎస్ పవన్ ఐఆర్ఎస్ (8317669392)లు నియమించగా పరిశీలకులు జిల్లాలోని నస్పూర్‌లొ గల సింగరేణి అతిథి గృహంలో ఉంటారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు చేసే ప్రచారంలో భాగంగా చేయనున్న ఖర్చులను ఎన్నికల ఖర్చుల పరిశీలకులు, ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, శాంతి భద్రతల పర్యవేక్షణ, అనుమతులు, ఇతరత్రా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.

బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దులు అజీజ్ శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు 22వార్డు కౌన్సిలర్ ప్రేమలత-రాజేష్, గంగారపు సత్యపాల్, రామగిరి శ్రీనివాస్, నరెడ్ల కల్పన, కొండవేని పుష్ప బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వివేక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్క సుమన్ నిరంకుశ పాలనలో అహంకారంతో అసభ్య పదజాలంతో మాట్లాడుతూ దొర బానిస దగ్గర బానిస బతుకు ఉండదని చెప్పడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య జరుగుతున్న పోరాటంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులుగా బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి నాతోపాటు నన్ను నమ్ముకున్న కార్యకర్తలు ప్రజల కోసం రాజీనామా చేయడం జరిగిందని పేర్కొన్నారు. బాల్క సుమన్ విద్యార్థి నాయకుడిగా ప్రజలకు మంచి సేవ చేసే నాయకుడు వచ్చాడని, ఎస్సీ ఎస్టీల్లు బీసీ, మైనార్టీల కోసం పాకులాడే నాయకుడు అని, బాల్క సుమన్ మాటలు నమ్మి బీఆర్ఎస్‌లో చేరామన్నారు. కానీ పార్టీలోకి వచ్చిన తరువాత వారి అహంకార మాటలకు ప్రజలకు ఇచ్చిన మాటకు 5 సంవత్సరాలు పార్టీలో కొనసాగానని అన్నారు. వారి అహంకార మాటలకు ఆత్మ గౌరవాన్ని చంపుకొని పార్టీలో కొనసాగలేనని రాజీనామాలు చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, వార్డు అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



అబుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం

నవతెలంగాణ-జైనూర్

దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చౌరస్తా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సంస్కృతి, సాంప్రదాయాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యుడు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం తర్వాత భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశ్యారు. యువతీ, యువకులు విద్యావంతులు కావాలని విద్యాపరంగా అందరికి హక్కులు కల్పించేంలా కృషి చేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పేద వర్గాల ప్రజలు విద్యావంతులు కావాలనే కోరికతో విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇబ్రహిం, ఇస్మాయిల్, షఫిక్, అబ్బు, మజర్, రహీం, హైదర్ పాల్గొన్నారు.



సంఘమిత్ర ధ్యాన కేంద్రంలో పత్రీజీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి సంఘమిత్ర ధ్యాన కేంద్రంలో శనివారం పత్రీజీ జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాస్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల గజి బిజి జీవితంలో ధ్యానం చేయడం ద్వారా ప్రశాంతత పొందవచ్చునని తెలిపారు. ధ్యాన సాధన ద్వారా మానసిక ఆరోగ్యంతో పాటు ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపారు. ధ్యానం వల్ల సత్ ప్రవర్తనతో పాటు ఆయురారోగ్యాలు చేకూరుతాయని తెలిపారు. ధ్యానం చేయడానికి వయసుతో సంబంధం లేదని విద్యార్థులు యువకులు ఉద్యోగులు వ్యాపారులు ధ్యాన సాధన ద్వారా వారి వారి రంగాల్లో పురోగతి సాధించవచ్చునని తెలిపారు శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్, శ్యామల, శంకరయ్య, లక్ష్మీ మల్లేష్ పాల్గొన్నారు

లిటిల్ స్టార్ పాఠశాలలో ముందస్తు దీపావళి



నవతెలంగాణ-లక్సెట్టిపేట

మండల కేంద్రంలోని లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్లో ముందస్తుగా దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసిన వారవుతామన్నారు. ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజు దీపావళి జరుపుకుంటారు. నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారు. అలాగే లంకలోని రావణుడిని సంహరించిన శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళి జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. చీకటిని పాలద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులు దీపాలతో లక్ష్మీదేవిని అలంకరించి పూజలు చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చేసిన అలంకరణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మహమ్మద్ హమీద్, మినుముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాడు అధోగతి.. నేడు ప్రగతి..!

నవతెలంగాణ-కోటపల్లి

ఏనాడూ కనిపించని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి అధికార పార్టీ ఏం చేసిందని విమర్శిస్తున్నారు. నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి జరిగిందని చెప్పకుండా కేవలం ఓట్ల కోసమే విమర్శలకు దిగుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. బాల్క సుమన్ గెలిచిన తరువాత మండలం, నియోజకవర్గం రూపు రేఖలు మారాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఏటు చూసిన నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. గత ఎమ్మెల్యేలు, నాయకులు ఎవరు గెలిచినా చెన్నూర్ నియోజకవర్గంలోని గ్రామాలలో తిరిగిన



పాపాన పోలేదు. అలాంటిది బాల్క సుమన్ గెలిచిన అప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి రూ.వందల కోట్లు ప్రభుత్వాన్ని ఒప్పించి తీసుకొచ్చి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుంచే ప్రయత్నం చేశారు.

అసెంబ్లీలో కోటపల్లి ప్రస్తావన

మండల ప్రజా సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తి ముంపు ప్రాంతాలపై బాల్కా సుమన్ మాట్లాడిన తీరు ప్రజల్లో సమస్యలు తీరుతాయని నమ్మకాన్నిచ్చారు. ఆరు నెలల్లో ఏదులబంధం తుంతుంగా వాగుపై నిర్మించిన వంతెన అటువైపు ఉన్న ప్రజలు, రైతులకు వారధిగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే చాలు వాగు దాటడానికి ఇబ్బందులు పడేవారు. రెండు రోజులపాటు వరద ఉధృతి తగ్గేది కాదు. ఈ సమస్య గత 60 సంవత్సరాలుగా ఉన్న ఏ నాయకునికి వంతెన నిర్మించాలనే ఆలోచన చేయలేదు. ఓట్లు వస్తే వచ్చి వెళ్ళిన నాయకులు ఉన్నారే తప్ప బాగుచేసి నాయకుడు కనిపించలేదు. దీంతో ఎమ్మెల్యేగా ఎన్నికైన కొద్ది రోజులకే ప్రజల కష్టాలను చూసి త్వరగా పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో 6 నెలల వ్యవధిలోనే వంతెన పూర్తి చేసి ప్రజల మన్ననలు పొందారు. దీంతో అటువైపుగా ఉన్న గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే బాల్కా సుమన్‌కి తప్ప ఏ రాజకీయ నాయకుడు ఓట్లు అడగటానికి వచ్చిన తగిన బుద్ధి చెబుతామని పేర్కొంటున్నారు.



నాడు తుంతుంగా వాగుపై ఉన్న రోడ్డు



నేడు తుంతుంగా వాగుపై బ్రిడ్జి

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

నవతెలంగాణ-లక్సెట్టిపేట

కాంగ్రెస్ తోనే ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. శనివారం లక్సెట్టిపేట 1వ వార్డులో ఆమె కాంగ్రెస్ పథకాలపై ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ ప్రేమ్ సాగర్‌రావు చేతి గుర్తుకు ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, వార్డు అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

అధ్యాపకుడిని వరించిన గురుస్పందన పురస్కారం

నవతెలంగాణ-దహెగాం

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సోముల చంద్రశేఖర్‌కు గురుస్పందన పురస్కారం లభించింది. ఆయన చేసిన సేవలకు గాను ఖమ్మం జిల్లాకేంద్రంలో స్పందన ఎద ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్ రిలేషన్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా పురస్కారం లభించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

మాదిగల పట్ల ప్రధాన పార్టీల వైఖరి తెలపాలి

- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్

నవతెలంగాణ-చెన్నూర్

నియోజకవర్గంలో 30 శాతం ఓట్లు కలిగిన మాదిగల పట్ల ప్రధాన పార్టీల వైఖరి తెలియజేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగొండ సునీల్ తెలియజేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు ప్రధాన పార్టీలు సీట్లు ఇవ్వకుండా అన్యాయం చేశాయని, మాదిగలకు కనీస గుర్తింపు కూడా ఇవ్వలేదని తెలిపారు. ప్రధాన పార్టీలు అనేక హామీతో ప్రలోబాలకు గురి చేస్తున్నారని, అసలు మాదిగల పట్ల మీ ఎజెండా ఏమిటని, కీలకంగా ఉన్న మాదిగ జాతికి మీరు ఏమి హామీలు ఇవ్వ దలుచుకున్నారని గుర్తుచేశారు. ఇవ్వాళ అసైన్డ్ భూములు లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటి మీద కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెన్నూర్ నియోజక వర్గంలో




ప్రధానంగా గెలుపు ఓటములకు కీలక పాత్ర పోశించేది మాదిగ లకు ఉందన్న విషయం గుర్తు తెచ్చుకోవాలి అన్నారు. 30 శాతం మాదిగలు ఉన్న చెన్నూర్‌లో కచ్చి తంగా హుజురాబాద్ మాదిరిగా మాదిగలు బుద్ధి చెపుతారని హెచ్చరించారు. మందమర్రి లెదర్ పార్క్ వల్ల మాదిగలకు కనీసం పది వేల ఉద్యోగాలు వచ్చేవని దాని స్పష్టత ప్రధాన పార్టీలు తెలియ పరుచాలి అన్నారు. మీ పార్టీలో డప్పు, చెప్పులకు ఇస్తున్న ప్రధాన హామీలు ఏంటనీ డిమాండ్ చేశారు. ప్రతీ ఒక్కమాదిగ బిడ్డ ప్రచారానికి పార్టీ వారు మీ ఇంటికి వస్తే మీరు కచ్చి తంగా నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడారి అని మల్లేష్, ప్రధాన కార్యదర్శి రామగిరి స్వామి, ఉప అధ్యక్షుడు జనంపల్లి బానేష్ పాల్గొన్నారు.

సీఓఈలో ఘనంగా రాష్ట్రీయ శిక్షా దివస్

నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి సీఓఈలో శనివారం రాష్ట్రీయ శిక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. తొలి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్త, స్వతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును రాష్ట్రీయ దివస్‌గా ప్రిన్సిపల్ ఐనాల సైదులు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆజాద్ భారత దేశంలో ఆధునిక విద్యను ప్రోత్సహించారన్నారు. అంతేకాకుండా సాహిత్యం, పరిశోధన, లలిత కళలను అభివృద్ధి చేశారన్నారు. దేశాభివృద్ధిలో విద్య యొక్క ప్రాధాన్యతను నొక్కి చెప్పి విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. విద్య కోసం ఆయన చేసిన సేవలను దేశం గుర్తించి ఆయన పుట్టిన రోజును జాతియావత్తు జాతీయ



విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పుదారి నగేష్ గౌడ్, పెరుగు తిరుపతి, కోశాధికారి గోగ్గల రమేష్, పేరెంట్స్ కమిటీ సభ్యులు దాగం మహేష్, వైస్ ప్రిన్సిపల్ కోట రాజ్ కుమార్, జేవీపీ కొక్కుల రాజేశ్వర్, ఉపాధ్యాయులు కోట్రంగి గణపతి, హరిక, చంద్రశేఖర్, సబియా బాను, మిట్టారమేష్, శ్రీరామ వర్మ, ప్రమోద్ కుమార్, లక్ష్మీనారాయణ, ఆకెనేపల్లి రాజేష్ పాల్గొన్నారు.

16న మండలానికి కేటీఆర్ రాక



నవతెలంగాణ-జన్నారం

ఈ నెల 16వ తేదీన మండల కేంద్రానికి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వస్తున్నట్లు ఎమ్మెల్సీ దండే విఠల్ ఏపీపీఎస్సీ మాజీ మెంబర్ షైదిపల్లి రవీందర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించే కేటీఆర్ సభకు ఓ ప్రయివేటు స్థలాన్ని పరిశీలించారు. కేటీఆర్ సభకు వచ్చే కార్యకర్తలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్ సభా స్థలంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక నాయకులకు సూచించారు. ముందుగానే ఈ స్థలాన్ని స్థానిక సీఐ కృష్ణ తన పోలీసు సిబ్బందితో పరిశీలించారు. 16న మండల కేంద్రంలో పెట్రోల్ పంపు నుంచి సభా స్థలం వరకు ప్రధాన రహదారిపై ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్దన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

c
m
y
k

ఆదివాసులకు అడ్డుపడుతోంది ప్రధానియే

● ఎంపీయే బహిర్గతం చేశారన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదివాసీల అభివృద్ధికి అడ్డుపతుంది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీయేనని ఆ పార్టీ ఎంపీ సోయం బాపురావ్ బహిర్గతం చేశారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రూరల్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. కచ్‌కంటి, అసోద, రాములగూడ, మత్తడిగూడ, దార్‌లోద్ది గ్రామాల్లో కాలినడకన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. దండారి ఉత్సవాల్లో పాల్గొని వారితో కలిసి గుస్సాడి టోపిలను ధరించి ఆదివాసీలతో కలిసి నృత్యాలు చేస్తూ ఉత్సహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ఎవరు అడ్డుపడుతున్నారో ఆ పార్టీ ఎంపీ సోయం బాపురావ్ స్పష్టం చేశారని తెలిపారు. ఆదివాసీల అభ్యున్నతికి పాటుపడుతూ దండారి ఉత్సవాలకు ప్రోత్సహం అందిస్తున్నామని పేర్కొన్నారు. పాశ్చత్య సంస్కృలు కాదని ఆదివాసీ సంస్కృతులు, సంప్రదాయాలు చరిత్రకు నిజమైన ఆనవాళ్లని చెప్పారు.



గుస్సాడి టోపి ధరించి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే రామన్న

వాటిని భవితరాలకు అందించేలా ఆదివాసీలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేష్, మాజీ ఎంపీపీ సేవ్వా జగదీష్, మార్కెట్ చైర్మెన్ కుమ్రా రాజు, పరమేశ్వర్, కనక రమణ, జంగు పటేల్, రవి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



మౌలన అబుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామన్న

నవతెలంగాణ- ఆదిలాబాద్‌అర్బన్

దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన అనేక సేవలందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సాజిదోద్దీన్, అష్రఫ్, ఫెరోజ్, పర్వీన్ ఫెరోజ్, ఇమ్రాన్, శివకుమార్, పర్వీన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే చేరికలు

● ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మీ



పార్టీలో చేరిన వారితో కలిసి నినాదాలు చేస్తున్న కోవ లక్ష్మీ

నవతెలంగాణ-జైనూర్

ప్రత్యేక తెలంగాణ సాధించిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిని చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఆమె సమక్షంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు చేరారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకురాలు మర్సకోల సరస్వతితో కలిసి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు దేశంలో ఎక్కడాలేవన్నారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అధికారం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పదేండ్ల పాలనలో ప్రజ శ్రేయస్సు కోసం అనేక పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ హాయంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో ముందుకెళ్తున్న బీఆర్ఎస్‌లో చేరేందుకు ఆ పార్టీ నుంచి వలస రావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబూతాలిబ్, కనక యాదవరావు, కొడప హన్నూపటేల్ పాల్గొన్నారు.

కాకా..నీ ఓటు కారు గుర్తుకే..



నవతెలంగాణ-ఉట్నూర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఘట్టం ముగియగానే ప్రధాన పార్టీల నాయకులు ప్రచారంలో జోరు పెంచారు. ప్రజలను కలుస్తూ తమ పార్టీకే ఓటు వెయ్యాలని కోరుతున్నారు. శనివారం పాత ఉట్నూర్‌లో రైతు సైకిల్‌పై గడ్డిమోపుతో ఇంటికి వస్తున్న క్రమంలో ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్ ఆ రైతును ఆపి కాక నీ ఓటు కారు గుర్తుకి వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాన్ని అందించారు. ఈ విదంగా ప్రచార సమయంలో కార్యకర్తలు కాక, అమ్మ, చెల్లెమ్మ, అక్క అంటూ పలకరిస్తూ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్నారు.

పట్టపగలే నగదు, బంగారం చోరీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టపగలే నగదు, బంగారం చోరి జరిగిన సంఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలోని బొక్కల్‌గూడలో చోటుచేసుకుంది. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బొక్కలగూడ కాలనిలో నివాసం ఉంటున్న మహ్మద్‌ఖాన్ ఇంట్లో శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ. లక్ష 45వేల నగదు, 2 తులాల బంగారం దోచుకెళ్లినట్టు తెలిపారు. యజమాని ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘున..

ఎన్నికల కోడ్ ఉల్లఘించిన నలుగురు వ్యాపారస్తులపై కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటల తర్వాత తమ వ్యాపారం మగ్గం షాప్ నడుపుతున్న మహ్మద్ వకిల్, ఎలక్ట్రికల్ షాప్ అసిఫ్‌ఖాన్, ఉల్లిగడ్డల షాప్ ఇమ్రాన్‌ఖాన్, ఇమ్రాన్ కలెక్షన్ షాపు యజమానులపై కేసు నమోదు చేశామన్నారు. రాత్రి 10 దాటాక వ్యాపారాలు చేయకూడదని సీఐ సూచించారు.అదే విధంగా కాలనీల్లో అనుమనంగా ఉంటే సమచారం ఇవ్వాలన్నారు.

మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి : ఎస్పీ సురేష్

● లింగాపూర్ స్టేషన్ తనిఖీ, రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-జైనూర్

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ సురేష్‌కుమార్ పోలీసులకు సూచించారు. శనివారం లింగాపూర్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వెంకటరమణతో కలిసి తనిఖీ చేశారు. నమోదైన కేసుల వివరాలతో పాటు రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో మర్యాదపూర్వకంగా ఉంటూ సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించడంతో పాటు ప్రజలకు మంచి సేవలందించేలా సూచనలు చేశారు. ప్రజల మధ్యలో ఉంటూ విధులు నిర్వహించే పాత్ర కీలకంగా ఉంటుందని ఎస్పీ అన్నారు. మండలంలోని గ్రామాల్లో సామాజిక బాధ్యతగా పలు అంశాలపై అవగాహన కార్యక్రమాల్లో చేపట్టాలన్నారు. ఫిర్యాదుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియామకాలను రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా పారదర్శకంగా, విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సీఐ మల్లేష్, లింగాపూర్ ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-తలమడుగు

పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రుయ్యాడి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుయ్యాడి గ్రామానికి చెందిన మారుతి(38) మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు మారుతి గత కొన్నేండ్లుగా మద్యానికి బానిస కాగా శరీరంలోని కాలేయం చెడి పోవడంతో ఎలాగూ బతకననే ఉద్యేశంతో ఇంట్లో పురుగులమందు తాగగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ధనశ్రీ తెలిపారు.

నార్లాపూర్ గ్రామంలో ఆరోగ్యంపై అవగాహన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని నార్లాపూర్ గ్రామంలో శనివారం గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఎలాంటి ఇబ్బందులు కలిగిన తక్షణమే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి వైద్యచికిత్సలు చేయించుకోవాలని, సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు.

బృందాలకు పూర్తి స్థాయిలో శిక్షణ : కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నియమించిన బృందాలకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం స్థానిక టీటీడీసీలో ఎన్నికల సందర్భంగా జిల్లాకు నియమించిన సాధారణ పరిశీలకులు, వ్యయ, పోలీస్ పరిశీలకులతో సభ ఎన్నికల నిర్వహణ విది విధానాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదిలాబాదు, బోథ్ నియోజకవర్గాలలో వందశాతం పోలింగ్ నమోదు దిశగా ఓటరు చైతన్య, స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ఓటు, ఈవీఎం, వీవీప్యాట్, ప్రతి పోలింగ్ మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు గణేష్ బాపూరావు పాటిల్, ప్రద్యుశీల్ రాంరావ్ జుంలే, అశోక్ గోయల్, అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామల దేవి, ఆదిలాబాద్, బోథ్ ఆర్‌ఓలు చాహత్ బాజ్‌పాయ్, బి.స్రవంతి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

c
m